# ఎవరు గొప్పవారు?

-బాలగం విజయలక్ష్మి




కనగర్తి అనే గ్రామంలో బోలానాథ్ అనే మేధావి ఉండేవారు. అతడు మేధావేకాదు గొప్ప తెలివిపరుడు గూడ. ఆయనకు తెలియని విషయమంటూ ఏది లేదు. ఎంతటి గడ్డు సమస్యనైనా, ఇట్టే పరిష్కరించగల దిట్ట అని ప్రజలు అంటుంటారు. చుట్టుప్రక్కల గ్రామాలలోని కొట్లాటలు, తగవులాటలకు తీర్పు చెప్పేది అతడే.

ఒకనాడు ఆయన తన ఇంటిముందు కూర్చొని, పుర ప్రముఖులతో లోకాభిరామాయణం ముచ్చటించుచుండగ - అచ్చటికి - వృక్షము, ఆవు, సిపాయి ముగ్గురు పరుగున వచ్చారు.

మర్యాదపూర్వకముగ ఆయనకు నమస్కరించారు. అయ్యా! తమరి తెలివితేటలను, వేనోళ్ళ పొగుడుచుండగ విన్నాము. ఎలాంటి క్లిష్ట సమస్యనైనా చిటికలో పరిష్కరించగల నేర్పరులని తెలిసింది. మా సమస్యను గూడ తమతో విన్నవించుకుంటే, తగిన న్యాయం దొరుకుతుందనే ఆశతో వచ్చాము. మా ముగ్గురిలో ఎవరు గొప్పవారో తెలియక నేనంటే నేను అంటూ తగవులాడుకొనుచున్నాము. తమరు మా వాదనలను విని, మాలో ఎవరు గొప్పవారో తేల్చి చెప్పండి. మాకు తగిన న్యాయం చేకూర్చగలరని, వేడుకొనుచున్నాము" అని అన్నారు.